DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం 27-04-2026

## గనిలో సమస్యలపై కార్మికుల గళం

- జిడికె 11వ ఇంక్లైన్ లో మూడో చైర్ లిఫ్ట్ వెంటనే ప్రారంభించాలంటూ డిమాండ్
- ఎల్‌హెచ్‌డీ సెక్షన్‌లో గాలి, నీరు లేక ఇబ్బందులు
- వెంటనే పరిష్కారం కోరిన ఏఐటీయూసీ

8





# కర్రెగుట్టలపనులపై.. ప్రత్యేకదృష్టిపెట్టిన

# ఎస్పి కేకన్..!!

- టూరిజం హబ్ గా కేంద్రం అభివృద్ధి చేసెందుకు ఆదేశాలు..
- యుద్ధప్రాతిపదికన రోడ్లు,బోర్ల పనులు.. అటవీశాఖ పనులు.
- సోలార్ లైట్లేర్పాట్లు.. పర్యాటకుల సందర్శన కోసం..
- కోట్లనిధులతో నడుస్తున్నపను లతో కర్రెగుట్టల్లో పనులు...
- కర్రెగుట్టల్లో ఎస్పి కేకన్ పనులు పరశీలించె..

ములుగు జిల్లాసరిహద్దు.. చత్తీష్ గడ్ సమీపంలోని కర్రెగుట్టలను కేంద్రం అభివృద్ధి చేపట్టిం ది డిజిపిఆదేశాలమేరకు ఎస్పికేకన్ ఆదివారం సందర్శించె ను పనులు ఏవిధంగా జరుగుతున్నవో పరశీలించెను ఇటీవ ల అన్నలకు అడ్డాగ ఉన్న ఈ గుట్టలు వాల్లంతా లొంగుపొయెను దానిని టూరిజం హబ్ గచేయలని కేంద్రహోంశాఖ ఆదేశించెను ఏకోటూరిజం ద్వరా అటవీశాఖ అభివృద్ధి చేపట్టెను ఈక్రమంలో పనులు ఏమేరకు జరిగాయె అంతుబట్టని చిక్కుముడిగా మారింది కాంట్రాక్టర్లు అక్కడనె ఉండు పనులు చేపిస్తున్నది లేనిదు ఏసమాచారం తెలవక సతమతం అవుతున్నారు ఈక్రమంలో ఎనిమిది శాఖల అధికారుల ఆద్వర్యంలో నడుస్తున్న ఈపనులను ములుగు ఎస్పి కేక న్ పర్యటించి పరశీలించెను ఇప్పటికె రోడ్లపనులు దాదాపుగా దగ్గర పడినట్లు మిగతా పనులు కూడజరుగు తున్నవ ని కాంట్రాక్టర్ ఎస్పుకి తెలిపెను కర్రెగుట్టల్లో అభివృద్ధుకి పోలీసుశాఖ ఉన్నతాదికారు లు ఎక్కువ ప్రత్యేకదృష్టీ పెట్టడంతో పనులు చక చక సాగుతున్నవి అంటెకాకుండా ఆగుట్టలపై గ్రేహౌండ్స్ భద్రతా బలగాల చెక్ పోస్టులు కూడ ర్పటుచేశారు,ఎస్పీ వెంట ములుగు.. ఏటూరునాగారం పోలీసులు ఉన్నారు..

ఏటూరునాగారంక్రైం డిడి 9 వార్త ఏప్రిల్ 26

## ఐటిడీఏకి కొత్త పీవోగా లెనిన్ వాత్సల్ టొప్పో



- ఏటూరునాగారం ఐటిడీఏలో కొత్త అధ్యాయం ప్రారంభం
- గిరిజన అభివృద్ధికి యువ ఐఏఎస్ అధికారిపై ఆశలు
- రెండేళ్ల నిర్లక్ష్యానికి చెక్ పడుతుందా?
- గ్రామాలకు అధికారులు చేరువ అవుతారా?
- గిరిజన గూడెంల అభివృద్ధికి ప్రాధాన్యత
- ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం లక్ష్యం
- వడ్డీ వ్యాపారుల బారిన పడిన గిరిజనులు
- యువతలో మళ్లీ చిగురిస్తున్న ఆశలు

6

## సర్కారు సొమ్ము అమ్ముకున్నా స్పందించని అధికారులు



8

- మహాదేవ్పూర్ బాలుర పాఠశాలలో లక్షల విలువైన ప్రభుత్వ సంపద అన్యాక్రాంతం
- అధికారుల నిర్లక్ష్యంపై బీఆరెస్ నాయకురాలి ఫైర్

# జనగామలో ఉచిత దంత వైద్య శిబిరానికి భారీ స్పందన

- **శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత పరీక్షలు, చికిత్సలు**



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 26 (డిడి9 వార్త):**

రామగుండం మండలం జనగామ గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ మరియు 6వ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామని రమేష్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు పాల్గొని ఎండీఎస్ డాక్టర్ కన్సల్టేషన్, డిజిటల్ ఓ పి జి ఎక్స్‌రే, పళ్లు పీకడం, సిమెంట్ ఫిల్లింగ్, టీత్ స్కేలింగ్ వంటి సేవలను పూర్తిగా ఉచితంగా అందించారు. అవసరమైన రోగులకు మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోకల శ్యామని రమేష్‌తో పాటు స్థానిక నాయకులు ప్రశాంత్, బొడ్డు మహేందర్, జువ్వాడి మాధవ్ రావు, అరెల్ల రవితేజ, జనగామ సంతోష్, సిద్ధ తిరుపతి, జనగామ బద్రి, భీమా సాగర్, ముత్యాల రమేష్, అక్కపాక కుమార్, మేకల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ .... ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకమని, ముఖ్యంగా వృద్ధులు మరియు పిల్లలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం సంతోషకరమని తెలిపారు. శిబిరం నిర్వహణలో సహకరించిన శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ యాజమాన్యం, డా. సుమలత, ప్రతినిధులు సునీల్, ప్రశాంత్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# లేబర్ కోడ్స్ రద్దుకై మేడే పోరాటం ఉధృతం చేయాలి

- **ఆర్జీ-3లో మేడే పోస్టర్ ఆవిష్కరణ – కార్మికులకు ఐఎఫ్టియు పిలుపు**




**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 26 (డిడి9 వార్త):**

సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న కార్మిక వర్గం నాలుగు లేబర్ కోడ్స్ రద్దు వరకు పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్జీ3 పరిధిలోని ఓసీపీ 1లో జరిగిన మేడే పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 140 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో 8 గంటల పని విధానం కోసం కార్మికులు చేసిన త్యాగాల ఫలితంగానే నేడు ప్రపంచవ్యాప్తంగా ఆ విధానం అమలులో ఉందని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులను హరిస్తూ, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు. కాబట్టి ఈ లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని, ఈ ఏడాది మేడేను పోరాట దినంగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి. రమేష్, పి. రాయల్స్, జి. లింగన్న, జి. నరసయ్య, సంపత్, రాజమౌళి, ఎల్లయ్య పాల్గొన్నారు.

# సర్పంచ్ పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి

- **రజక సంఘం సీనియర్ నాయకులు అలుగొండ శ్రీనయ్య.**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(ఏప్రిల్26):::**

రంగారెడ్డి జిల్లా చౌదర్ గూడా మండలంలోని ఎల్కగూడెం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ బందయ్య పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలనిరజక సంఘం షాద్ నగర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఆలుగొండ శ్రీనయ్య డిమాండ్ చేశారు ప్రజాస్వామ్యంలో దాడులు సరైన విధానం కాదని అది ప్రజాస్వామ్యంపైనే దాడి అని ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు నేటికీ కూడా ఇంకా కులాహంకార దాడులు కొనసాగుతున్నాయని పెత్తందారుల ఆగడాలను అరికట్టాలని కోరారు..



# మే 11 నుంచి అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ మహాసభలు

- **పోస్టర్‌ను ఆవిష్కరించిన రైతు సంఘం నేత కె. రంగారెడ్డి**




**భద్రాచలం ఏప్రిల్ 26, డిడి9 వార్త**

అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జాతీయ కన్వీనర్ కె. రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం భద్రాచలంలోని సీపీఎంఎల్ మాస్టర్ పార్టీ కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ.. మే 11, 12, 13 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభం, రైతుల సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణను ఈ సభల్లో ఖరారు చేస్తామన్నారు. ఈ మహాసభలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావుతో పాటు వివిధ రాష్ట్రాల రైతు నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు. మే 11న ఇల్లందులో భారీ రైతు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎంఎల్ జిల్లా నాయకురాలు కెచ్చెల కల్పన, నాయకులు సాయన్న, మునిగేల శివ ప్రశాంత్, భాస్కర్, మహేశ్వరి, కుమారి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద యువతి వివాహానికి దాతల అండ

- **సోషల్ మీడియా పిలుపుకు స్పందించిన ఫౌండేషన్లు**
- **మీస వికాస్, సుజిత్ ప్రయత్నాలకు ఫలితం- సాహితికి ఆర్థిక సహాయం**
- **సమాజం ముందుకొస్తే కష్టాలు దూరం**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 26 (డిడి9 వార్త):**

గోదావరిఖని వినోబా నగర్‌కు చెందిన నిరుపేద యువతి రాసూరి సాహితి వివాహం ఈ నెల 26వ తేదీన జరగనుంది. తల్లిదండ్రులు లేకపోవడంతో ఆమె వివాహానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసి 38వ డివిజన్‌కు చెందిన మీస వికాస్, రేవెల్లి సుజిత్ స్పందించారు.

వారు సోషల్ మీడియా ద్వారా పలు ఫౌండేషన్లకు ఈ విషయం తెలియజేయగా ఆలయ ఫౌండేషన్ (పరికిపండ్ల నరహరి ఐఏఎస్) శిష్యులు, మాజీ కార్పొరేటర్ అయిత శివకుమార్, ఆర్ష ఫౌండేషన్‌కు చెందిన బూడిద హర్ష వెంటనే స్పందించారు. దాతల సహకారంతో సేకరించిన నిధులను సాహితి వివాహానికి అందేలా చర్యలు తీసుకుని, ఆ యువతి పెళ్లి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరగడానికి సహకరించారు. ఈ సందర్భంగా మీస వికాస్, రేవెల్లి సుజిత్ మాట్లాడుతూ... సహాయం చేసిన ప్రతి ఒక్క దాతకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.



# పోరాట ఫలితమే ఆర్టీసీ విలీనం – ఏఐటీయూసీ

- **కార్మిక హక్కుల కోసం ఎర్ర జెండా ముందుంటుంది ఏఐటీయూసీ రామగుండం నగర సమితి అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్ర శేఖర్**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 26 (డిడి9 వార్త):**

ఏఐటీయూసీ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ మాట్లాడుతూ... తెలంగాణ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, ఏఐటీయూసీ, జేఏసీ సమ్మెలు మరియు పోరాటాల ఫలితంగానే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, 11 శాతం పీఆర్సీ ప్రకటించడం సాధ్యమైందని పేర్కొన్నారు.

కార్మిక వర్గం ఐక్యంగా పోరాడితేనే హక్కులు సాధ్యమవుతాయని, భావోద్వేగాలకు లోనుకాకుండా హక్కుల సాధన దిశగా ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో సీపీఐ జాతీయ, రాష్ట్ర నాయకులు, ప్రభుత్వ ప్రతినిధులు కార్మిక సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ కార్మికుల హక్కుల సాధనలో ఏఐటీయూసీ ఎప్పటికీ ముందుంటుందని, ఎర్ర జెండా కార్మికులదేనని గుర్తుచేశారు. సమ్మె సమయంలో నర్సంపేటకు చెందిన డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ మరణం దురదృష్టకరమని, ఆయన కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని కోరారు.గత ప్రభుత్వం యూనియన్‌లను రద్దు చేయడం తప్పు చర్యగా విమర్శిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం యూనియన్‌లను అనుమతించి ఎన్నికలు నిర్వహించనున్నట్టు ప్రకటించడం స్వాగతించదగిన విషయమని అన్నారు.



## ములుగు రైస్ మిల్లర్ అసోసియేషన్
# బిల్డింగ్ ప్రారంభం

- హాజరైన రాష్ట్ర అధ్యక్షులు గంప నాగేందర్

**ములుగు, డిడి 9 వార్త :**

ములుగు జిల్లా కేంద్రంలో నిర్మించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనాన్ని అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన అసోసియేషన్ పక్కా భవనాన్ని బంతి పూలతో అలంకరించి అధ్యక్షుడు చాంబర్, కార్యదర్శి, కోశాధికారి గదులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంప నాగేందర్ హాజరయ్యారు. కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి గురిజాల సహోదర రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, జిల్లా గౌరవ అధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి కొమురవెల్లి హరినాథ్, ఉపాధ్యక్షులు కాశిరెడ్డి సురేందర్ రెడ్డి, అక్కలరగోతం, కార్యదర్శులు వి ఎన్ రెడ్డి, దేగల భద్రయ్య, లక్ష్మీనారాయణ, అనిల్, శ్రవన్ కుమార్, రైస్ మిల్లర్లు హాజరయ్యారు.



# పద్మావతి కాలనీలో విద్యా వెలుగు!!

- ఇగ్నైటెడ్ మైండ్స్ బ్రోచర్ ఆవిష్కరణ
- స్క్రీన్‌కు దూరం, నైపుణ్యానికి దగ్గర
- పుస్తకంతో పాటు సంస్కారం
- పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ హర్షం
- కార్పొరేటర్ సాగి సంతోష్ రావు
- అధ్యక్షులు డాక్టర్ రవికుమార్ నాగండ్ల

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 26 (డిడి9 వార్త):**

గోదావరిఖని పద్మావతి కాలనీలో చిన్నారుల సమగ్ర వికాసాన్ని లక్ష్యంగా పెట్టుకొని ఏర్పాటు చేయబడుతున్న " ది ఇగ్నైటెడ్ మైండ్స్" ప్రీనర్సరీ మరియు ట్యుటోరియల్స్ సెంటర్ బ్రోచర్‌ను ఆదివారం ఉదయం 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్ రావు ఘనంగా ఆవిష్కరించారు.







ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చిన్న వయసు నుంచే పిల్లల్లో వినికిడి, మాట్లాడే నైపుణ్యాలు, రాతకు సన్నద్ధత, మంచి అలవాట్లు మరియు వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు ఇలాంటి విద్యా కేంద్రాలు కీలకమని పేర్కొన్నారు.

పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ నాగండ్ల రవికుమార్ మాట్లాడుతూ... కాలనీలో ఈ విద్యా కేంద్రం స్థాపన హర్షణీయమని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధాన కార్యదర్శి రాచర్ల శ్రీనివాస్ కూడా చిన్నారుల్లో క్రమశిక్షణ, అభ్యాసంపై ఆసక్తి పెంపొందించడంలో ఇటువంటి కేంద్రాల ప్రాముఖ్యతను వివరించారు. కేంద్ర నిర్వాహకులు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పిల్లలు మొబైల్, టీవీలకు అలవాటు పడుతున్న నేపథ్యంలో స్క్రీన్ లేకుండా ఆడుతూ నేర్చుకునే కార్యాచరణ ఆధారిత అభ్యాసాన్ని అందించడం తమ లక్ష్యమని తెలిపారు. అలాగే 1 నుండి 10వ తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళల్లో ట్యుటోరియల్స్ కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి, అలాగే సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కాస సత్యనారాయణ, సలహాదారులు పిట్ట లక్ష్మీనరసయ్య, కేంద్ర నిర్వాహకులు ఆశ్రిత, శ్రీకాంత్, స్వరూప, శ్రీనాథ్, మరియు పద్మావతి కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు వెంకట్రాజమ్, పిట్ట కుమారస్వామి, రమేష్, కిరణ్, కన్నం శ్రీకాంత్, ప్రవీణ్, ఉదయ్ మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



# వినోదం కోసం కాదు ఐక్యతను స్నేహభావాన్ని పెంపొందించుకోవడానికి గొప్ప వేదిక కావాలి

- మీడియా ప్రతినిధుల క్రికెట్ టోర్నమెంట్ లోగోను ఆవిష్కరించిన
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 26 డిడి 9 వార్త**

క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా,విలేకరుల మధ్య ఐక్యతను స్నేహభావాన్ని పెంపొందించడానికి గొప్ప వేదికగా నిలుస్తాయని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అభిప్రాయపడ్డారు. మే 1 వ తేదీన శివరాంపల్లి వద్ద ఉన్న విజయ్ ఆనంద్ గార్డెన్ లో రాజేంద్రనగర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్‌కు సంబంధించిన లోగోను తన నివాసంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమాజ హితం కోసం నిత్యం వార్తా సేకరణలో తలమునకలై ఉండే జర్నలిస్టులకు మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం ఎంతో అవసరమని పేర్కొన్నారు.వార్తలు రాయడంలో,ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు నిరంతరం ఒత్తిడికి లోనవుతుంటారని, అటువంటి వారి కోసం ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్‌లు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు.ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని,క్రీడా స్ఫూర్తితో అందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ వివిధ పత్రికలు,న్యూస్ ఛానళ్ల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లోగో ఆవిష్కరణ అనంతరం మీడియా మిత్రులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుంది

- మహిళా బిల్లుపై రాహుల్కు అవగాహన లేదు
- కాంగ్రెస్కు ప్రజలే బుద్ధి చెబుతారు
- ఆదిలాబాద్ ఎంపీ గెడం నగేష్

**డీ డీ 9 వార్త, ములుగు :**



మహిళల సంక్షేమానికి ఎంతో చిత్తశుద్ధితో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో మహిళా బిల్లును ప్రవేశపెడితే అవగాహన లేని కాంగ్రెస్ అడ్డుకుందని ఆదిలాబాద్ ఎంపీ గోదం నగేష్ ఆరోపించారు. ములుగు జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళల సంక్షేమం కోసం సంకల్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళా బిల్లుకు 33 శాతం రిజర్వేషన్ ప్రవేశపెట్టి మహిళల రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల అభ్యున్నతికి పాటుపడుతుంటే కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ దానిని అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. దేశంలో మహిళా శక్తిని పెంపొందించాలని, రక్షణలో భాగస్వామ్యం చేసేందుకు బార్డర్లో కూడా వాళ్లకు అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. మహిళలను గుర్తించి వారికి అన్ని రంగాల్లో అవకాశం ఇస్తే దేశపురోగతిని పెంచేందుకు దోహదపడుతుందని ఎంపీ నగేష్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు మహిళా రిజర్వేషన్ బిల్లును తోసిపుచ్చాయని ఆ పాపం వారిదేనని ఆయన అభిమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును తోసిబుచ్చిన కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాల తీరును మహిళలు గమనించారని త్వరలో వారే బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఎంతో ఆశతో ఎదురుచూసిన మహిళలు బిల్లు వస్తదని తమకు రిజర్వేషన్ లభిస్తుందని దేశంలోని 70 కోట్ల మహిళలు ఎదురు చూశారని ఆయన అన్నారు. వారి ఆశల మీద కాంగ్రెస్ మిత్ర పక్షాలు నీళ్లు చల్లారని ఆయన తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వీ గిపోయినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారని, మహిళలు కాంగ్రెస్ నాయకుల తీరును నమ్మవద్దని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు వ్యతిరేకమని, భారతదేశాన్ని 40 సంవత్సరాలు పాలించిందని ఇందిరాగాంధీ ప్రధాన మహిళగా ఒక ప్రధానమంత్రిగా దేశాన్ని ఏలిందని, మహిళల మీద వీరికి ధ్యాస లేదని తెలిపారు. 2023 నాటికే డిలిమిటేషన్ చేయాల్సి ఉండగా దానిని పట్టించుకోలేదని, 2026 సర్వే, జనాభా లెక్కల తర్వాత చేస్తామని తెలిపారు. దక్షిణ భారతదేశానికి ఎలాంటి అన్యాయం జరగదని, అన్ని రాష్ట్రాలలో సమానంగానే సీట్లు పెరుగుతాయని ఎంపీ నగేష్ పేర్కొన్నారు. 1989లో ఒబిసి, బీసి మండల కమిషన్లను తీసుకురాగా దానిని రాజీవ్ గాంధీ వ్యతిరేకించాలని ఆయన తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు అయితే మహిళలతో పాటు ఎస్సీ ఎస్టీ కులాల సీట్లు సైతం పెరుగుతాయని ఆయన అన్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ వాళ్లు వారి ఆగ్రహం చూడక తప్పదని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, ములుగు మండల అధ్యక్షుడు రాయించు నాగరాజు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు కలెక్టరేట్‌లో ఘనంగా శ్రీ వాసవీ మాత జయంతి వేడుకలు

**డీ డీ 9 వార్త, ములుగు :**



ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటించిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ వాసవీ మాత చిత్రపటానికి జిల్లా అధికారులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాసవీ మాత వైశిష్ట్యం, ఆమె త్యాగనిరతిని కొనియాడారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతినిధులు మాట్లాడుతూ శ్రీ వాసవీ మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా నిర్వహిస్తున్నందుకు తెలంగాణ ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. శాంతి, అహింస, ఆత్మగౌరవం కోసం ఆత్మార్పణం చేసిన వాసవీ మాత చరిత్ర, కులమతాలకు అతీతంగా సమాజ హితం కోసం పాటుపడిన ఆమె ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజ్ కుమార్, ఆర్యవైశ్య సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పట్టని అధికార యంత్రాంగం

- **పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా పెడచెవిన పెడుతున్న వైనం**
- **అధికారుల నిర్లక్ష్యంపై నేడు పుప్పాలగూడలో బిఆర్ఎస్ పోరుబాట**
- **సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించిన**
- **బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 26 డిడి 9 వార్త**

మణికొండ డివిజన్ లో తిష్ట వేసిన పలు ప్రధాన సమస్యలపై సంబంధిత అధికారులను పలుమార్లు మర్యాద పూర్వకంగా కలసి వినతి పత్రాలు సమర్పించి పరిష్కారం చూపమని కోరిన ఇప్పటివరకు కార్యరూపం దాల్చిన దాఖలాలు లేవని

ప్రజా సమస్యలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని

మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాల ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం పై నేడు పుప్పాలగూడలో భారీ నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డివిజన్

పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నా అధికార యంత్రాంగం మాత్రం నిర్లక్ష్య ధోరణిని వీడకపోవడం ఆగ్రహానికి దారి తీస్తోందనీ అన్నారు. పుప్పాలగూడ నుంచి శ్మశానవాటికకు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ పలుమార్లు వినతులు, ఫిర్యాదులు చేసినా చర్యలు లేకపోవడంతో బిఆర్ఎస్ పార్టీ నేడు ఉదయం 9 గంటలకు శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం సమీపంలోని వాటర్ ట్యాంక్ వద్ద భారీ నిరసనకు పిలుపు



నివ్వడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అధికారులు, పాలకులు చూపుతున్న ఉదాసీన వైఖరిని ఎండగడుతూ తక్షణ చర్యలు చేపట్టకపోతే ఈ నిరసనలను మరింత ఉధృతం చేసి పెద్ద స్థాయిలో ఉద్యమంగా మలుస్తామని సీతారాం ధూళిపాళ హెచ్చరించారు.

# పోలీసుల వలలో కిలాడీ దొంగలు

- **వరుస దొంగతనాల కేసులను ఛేదించిన భద్రాచలం పోలీసులు**
- **వెండి వస్తువులు, బైక్ స్వాధీనం.. ఇద్దరు నిందితుల అరెస్ట్**
- **వివరాలు వెల్లడించిన సిఐ నాగరాజు**




**భద్రాచలం, ఏప్రిల్ 26 డిడి9 వార్త**

భద్రాచలం పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో గత రెండు నెలలుగా వరుస దొంగతనాలకు పాల్పడుతూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్న ఇద్దరు దొంగలను పట్టణ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి భారీగా వెండి వస్తువులతో పాటు ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఛేజింగ్ చేసి పట్టుకున్నారు.. పోలీసుల కథనం ప్రకారం.. శనివారం రాత్రి భద్రాచలంకూనవరం రహదారిలోని వీరభద్ర ఫంక్షన్ హాల్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో ఒక బైక్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నం చేశారు. అనుమానం వచ్చిన పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించి తమదైన శైలిలో విచారించగా, భద్రాచలం పట్టణం మరియు బూర్గంపాడు మండల పరిధిలో పలు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడినట్లు నిందితులు నేరాన్ని అంగీకరించారు. సాంకేతిక ఆధారాలతో వేట గత కొంతకాలంగా దొంగతనాలు జరుగుతుండటంతో సీఐ నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు సాంకేతిక ఆధారాల (టెక్నికల్ డేటా) సహాయంతో నిందితులను గుర్తించారు. పట్టుబడిన వారిని పట్టణానికి చెందిన వారిగా గుర్తించి, వారి నుంచి దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ.. దొంగతనాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ ఆపరేషన్‌లో ఎస్సై శ్యామ్ ప్రసాద్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్కగూడెం గ్రామ సర్పంచ్ బందయ్య పై దాడి హేయనీయం

- **నిందితులను కఠినంగా శిక్షించాలి.**
- **కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటాపురం నర్సింహా .**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(ఏప్రిల్26):::**

పదవి లేకున్నా అధికారం నాదే చలామణి కావాలనే దురుద్దేశ్యంతో కక్షగట్టి గ్రామానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక సర్పంచ్ పై విచక్షణారహితంగా దాడికి పాల్పడటం దారుణమని కేశంపేట మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటాపురం నర్సింహా అన్నారు. జిల్లేడు చౌదరిగూడ మండలం ఎల్కగూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ బందయ్య పై మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీల కుమారుడైన రామ్ రెడ్డి అనుచరులు దాడికి పాల్పడడం అత్యంత దారుణమని ఖండించారు. ఇలాంటి వ్యక్తులను పోలీసులు కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామీణ ప్రాంతాలలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్ని కులాలను గౌరవిస్తూ, అందరికీ ప్రాధాన్యతను ఇస్తూ సమానత్వాన్ని ప్రోత్సహిస్తుంటే, కొందరు వ్యక్తులు ఇలాంటి దాడుల ద్వారా కుల వివక్షను ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ ఘటనకు కారణమైన వారిని వెంటనే అరెస్టు చేసి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.



# శ్రీ అభయ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక

**కరక గూడెం ఏప్రిల్ 26 2026, డి డి 9 వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం అనంతారం గ్రామంలో ఇటీవల మార్చి 25 ,2026 న అత్యంత వైభవంగా విగ్రహ ప్రతిష్ట గావింపబడిన శ్రీ అభయ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి శాశ్వత ధర్మకర్తలైన కీర్తిశేషులు పసునూరి సోమయ్య గారి కుమారులు సూచన మేరకు ఈరోజు రామాలయ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది . శాశ్వత ధర్మకర్తలు కీర్తిశేషులు పసునూరి సోమయ్య గారి కుమారులు. పసునూరి ఉప్పలయ్య గారు పసునూరి శ్రీనివాస్ గారు పసునూరి రమేష్ గారు పసునూరి భాస్కర్ గారుగౌరవ అధ్యక్షులు డాక్టర్ కొమ్మ వెంకట మధుసూదన్ రావు గారు, కొమ్మ సత్యనారాయణ గారు, వనమాల శ్రీనివాస్ గారు గౌరవ సలహాదారు లు గా పసునూరి ఉప్పలయ్య గారు, అత్తే సారయ్య గారుఅధ్యక్షులు అత్తె నాగేశ్వరరావు గారుఉపాధ్యక్షులుగా కొమ్మ ప్రసాద్ గారు, మొగిలి పువ్వు సురేష్ గారు ,అత్తే వెంకన్న గారు, వంగరి సతీష్ గారుకార్యదర్శిగా చెన్నోజి రాజేశ్వరరావు గారు సహాయ కార్యదర్శులుగా బత్తిని సీతయ్య గారు, అత్తే సత్యనారాయణ గారు, కటకం నరసింహారావు గారు, కాంపాటి సురేష్ గారు కోశాధికారి సలుగు బిక్షపతి గారు ఆర్గనైజింగ్ సెక్రటరీగా పసునూరి అంజయ్య గారు, గడ్డం సత్యం గారు కార్యవర్గ సభ్యులుగా యూత్ ను ఎన్నుకోవడం జరిగింది. అలాగే ధూప దీప నైవేద్యాలకు దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని నూతన కమిటీ సభ్యులు కోరారు కార్యక్రమానికి గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు కార్యవర్గ సభ్యులు యువకులు పాల్గొన్నారు

## గ్రామ గ్రామాన BRS పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి..

- బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు..



మణుగూరు. ఏప్రిల్ 26 (డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు. భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ గ్రామాన జెండా పండుగ నిర్వహించాలని కేంద్రపార్టీ నిర్ణయించినది. కావున ప్రతి గ్రామంలో గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగరవేయాలని బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తెలిపారు. అలాగే మండల కేంద్రంలో మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో జెండాను ఎగరవేయాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, TBGKS నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసిలు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ PACS అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, విద్యార్థి,యువజన నాయకులు, మాజీ వార్డు సభ్యులు, మహిళా నాయకులు, SC, ST, BC,మైనారిటీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.





## ఇచ్చిన హామీలను నెరవేర్చి చూపించిన గొప్ప నాయకుడు ఎమ్మెల్యే పాయం..

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ధన్యవాదాలు తెలిపిన మున్నూరు కాపు సంఘ నాయకులు...

మణుగూరు. ఏప్రిల్ 26 (డి డి 9వార్త)

భద్రాద్రి జిల్లా,మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్) లో ఆదివారం నాడు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిసిన మణుగూరు మున్నూరు కాపు సంక్షేమ సంఘ నాయకులు. ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్ష కార్యదర్శులు వన్నం కృష్ణమోహన్, గాండ్ల సురేష్ లు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘానికి ఇచ్చిన హామీ మేరకు కళ్యాణ మండపాన్ని నిర్మాణం చేసి ఇస్తానని చెప్పిన విధంగా, గుట్ట మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో కళ్యాణ మండపాన్ని నిర్మాణం పూర్తి చేసినందుకు, అలాగే మున్నూరు కాపు సంఘ సభ్యులకు సముచిత రాజకీయ అవకాశాలు కల్పిస్తానని ఇచ్చిన హామీలను నెరవేర్చినందుకు గాను వారిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ నాయకులు గువ్వా రాంబాబు, గోపిశెట్టి శివయ్య,మద్ది సారంగపాణి, ఊట్కూరు సత్యనారాయణ, బేతంచర్ల వెంకటేశ్వర్లు, గాజుల పూర్ణచంద్రరావు, పోట్ల ముత్తయ్య, మీసాల దుర్గారావు, మేడ నాగేశ్వరరావు, మాదాసు సాయిబాబా, బత్తిని రామచందర్, గాండ్ల మల్లయ్య, బడే రామ్మోహన్, తూపూడి శ్రీనివాస్, మిరియాల భాస్కర్, శ్రీకాంత్, రామకృష్ణ, యువజన నాయకులు అడబాల ప్రవీణ్, అమూల్ శ్రీనివాస్, సీనియర్ పత్రికా విలేకరులు పూజారి చందు, సత్యంబాబు, కార్మిక సంఘ నాయకులు ఆకుల నాగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ముర్ల యర్రయ్య రెడ్డి ఆశయ సాధనే మన లక్ష్యం

- మాజీ ఎమ్మెల్యే 28వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు
- వృద్ధాశ్రమంలో అన్నదానం, నిత్యావసరాల పంపిణీ

భద్రాచలం ఏప్రిల్ 26 , డిడి9 వార్త

భద్రాచలం మాజీ శాసనసభ్యులు, అమరజీవి ముర్ల యర్రయ్య రెడ్డి 28వ వర్ధంతి వేడుకలను ఆదివారం భద్రాచలంలో ఘనంగా నిర్వహించారు. భద్రాచలం మానవసేవ ఆర్గనైజేషన్ (వృద్ధాశ్రమం) నందు యర్రయ్య రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించి, నిత్యావసర సరకులను పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా ఆదివాసీ కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ మాట్లాడుతూ.. ఉమ్మడి భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధిలో యర్రయ్య రెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, ఆదివాసీల హక్కులు మరియు చట్టాల పరిరక్షణకు ఆయన అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లో ఉన్నా కూడా నిస్వార్థంగా, నిరాడంబరంగా జీవించిన గొప్ప నాయకుడని, ఆయన ఆశయ సాధనలో భాగంగానే నేడు ఈ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గర్నెపల్లి అశోక్, గుంటి రాజేష్, సొంది రవికుమార్, ముదిగొండ సత్యనారాయణ, ఎల్లంకి వినోద్ మరియు తదితరులు పాల్గొని యర్రయ్య రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.






## ఐటిడీఏకి కొత్త పీవోగా లెనిన్ వాత్సల్ టోపో

- ఏటూరునాగారం ఐటిడీఏలో కొత్త అధ్యాయం ప్రారంభం
- గిరిజన అభివృద్ధికి యువ ఐఏఎస్ అధికారిపై ఆశలు
- రెండేళ్ల నిర్లక్ష్యానికి చెక్ పడుతుందా?
- గ్రామాలకు అధికారులు చేరువ అవుతారా?
- గిరిజన గూడెంల అభివృద్ధికి ప్రాధాన్యత
- ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం లక్ష్యం
- వడ్డీ వ్యాపారుల బారిన పడిన గిరిజనులు
- యువతలో మళ్లీ చిగురిస్తున్న ఆశలు
- "రాజులేని రాజ్యం"కి ముగింపు పడుతుందా?



ఏటూరునాగారం క్రైమ్, ఏప్రిల్ 26 (డిడి9 వార్త):

ఎట్టకేలకు ఏటూరునాగారం ఐటిడీఏకు కొత్త ప్రాజెక్ట్ అధికారి (పీవో)గా ఐఏఎస్ అధికారి లెనిన్ వాత్సల్ టోపో బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం కార్యాలయంలో చేరిన ఆయనకు అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలియజేసి, కొత్త బాధ్యతలపై ఆశాభావం వ్యక్తం చేశారు.

గత రెండేళ్లుగా ఐటిడీఏలో గిరిజన అభివృద్ధి కార్యక్రమాలు మందగించిన నేపథ్యంలో, ప్రభుత్వం యువ, డైనమిక్ ఐఏఎస్ అధికారిని నియమించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇంటెలిజెన్స్ నివేదికల ఆధారంగా పరిస్థితులను సమీక్షించిన ప్రభుత్వం, గిరిజన ప్రాంతాల్లో వేగంగా అభివృద్ధి జరగాలని లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**గిరిజనుల్లో కొత్త ఆశలు**

కొత్త పీవో నియామకంతో గిరిజన గ్రామాల్లో ఆశలు మళ్లీ చిగురిస్తున్నాయి. ఇప్పటి వరకు అధికారులు గ్రామాలను సందర్శించకపోవడం, ప్రజల సమస్యలు పట్టించుకోకపోవడం వల్ల గిరిజనులు నిరాశ చెందారు. అభ్యర్థనలు సమర్పించినా స్పందన లేకపోవడంతో చాలామంది అప్పుల బారిన పడి, వడ్డీ వ్యాపారులను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడింది.

ఇప్పుడు కొత్తగా బాధ్యతలు చేపట్టిన లెనిన్ వాత్సల్ టోపో గ్రామాలకు చేరువగా ఉండి, సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపుతారని గిరిజన సంఘాలు ఆశిస్తున్నాయి. ముఖ్యంగా యువతలో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.

**అభివృద్ధి దిశగా కొత్త అడుగులు?**

ఐటిడీఏలో ఇప్పటివరకు "రాజులేని రాజ్యం"లా వ్యవహారం సాగిందనే విమర్శలు వినిపించాయి. సిబ్బంది నిర్లక్ష్య ధోరణి, కార్యాలయ పరిమితుల్లోనే పని నెట్టుకురావడం వల్ల ప్రాజెక్ట్ లక్ష్యాలు చేరుకోలేకపోయాయి. ఇప్పుడు కొత్త పీవో బాధ్యతలు స్వీకరించడంతో వ్యవస్థలో క్రమశిక్షణ పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

కొత్త అధికారి త్వరలోనే తన కార్యాచరణ ప్రణాళికను ఆదేశాల రూపంలో ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. గిరిజన గూడెంలకు చేరువగా సేవలు అందించడం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం ప్రధాన లక్ష్యాలుగా ఉండనున్నాయి.

**ఘన స్వాగతం**

కార్యాలయంలో చేరిన కొత్త పీవోకు ఏపీవో, మేనేజర్లు, ఇతర సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అధికారిక రిజిస్టర్‌లో సంతకం చేసి బాధ్యతలు స్వీకరించిన ఆయన, సిబ్బందితో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు తెలుస్తోంది.



# నిరంతరం పోరాట స్ఫూర్తి "మే డే" విశిష్టతపై బోధన

**బోనకల్,ఏప్రిల్ 26,(డీడీ9 వార్త):** బోనకల్ మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆదివారం స్టడీ సర్కిల్ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు "మే డే" ప్రాముఖ్యతపై వివరణాత్మకంగా పాఠం బోధించారు. 1848లో కారల్ మార్క్స్ రచించిన కమ్యూనిస్టు మేనిఫెస్టోలో "ప్రతి సమాజ చరిత్ర వర్గ పోరాటాల చరిత్ర" అని,"ప్రపంచ కార్మికుల్లారా ఏకమై పోరాడండి" అనే సందేశం కార్మికులకు మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు. కార్మికుల ఐక్య పోరాటాల ఫలితంగానే 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందని,ఆ పోరాటాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం మే 1న ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు,మండల కార్యదర్శి కిలారు సురేష్,డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు,మండల కమిటీ సభ్యులు పిల్లలమర్రి వెంకట అప్పారావు,కూచిపూడి మురళి,గుగులోతు నరేష్,సిఐటియు నాయకులు బోయినపల్లి వీరబాబు, బూర్గుల అప్పచారి తదితరులు పాల్గొన్నారు.







## సినిమా హాల్ సెంటర్ వద్ద రింగు ఏర్పాటుకై
# డిప్యూటీ సీఎం కు వినతి పత్రం

**బోనకల్,ఏప్రిల్ 26,(డీడీ9 వార్త):** శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలో భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కనకదుర్గ అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వాసవి అమ్మవారి జయంతిని ప్రభుత్వం అధికారిక పండుగగా ప్రకటించేందుకు కృషి చేసినందుకు బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బోనకల్ సినిమా హాల్ సెంటర్ వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో అక్కడ ట్రాఫిక్ రింగు (సర్కిల్) ఏర్పాటు చేయాలని సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అనుమోలు వెంకటేశ్వర్లు సమస్యను ఉప ముఖ్యమంత్రికి వివరించారు.ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సంఘం నాయకులు తెలిపారు.కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం సభ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు
# ఆర్యవైశ్యుల సన్మానం

**బోనకల్,ఏప్రిల్ 26,(డీడీ9 వార్త):** శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలో వైభవంగా వేడుకలు నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం రోడ్డులోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో గోపూజ, జయంతి ఉత్సవాలు, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆర్యవైశ్య సంఘం సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించి, రాష్ట్ర పండుగగా ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బోనకల్ పంచాయతీ కార్యాలయం వద్ద కూడలి (రింగ్) ఏర్పాటు చేసి అందులో మహాత్మా గాంధీ, ఛత్రపతి శివాజీ విగ్రహాలు ప్రతిష్టించాలంటూ సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రతిపాదనపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి కూడలి ఏర్పాటు చేసి విగ్రహాలు ప్రతిష్టించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చెడే వెంకటేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుమోలు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిపల్లి కిషోర్ బాబు, పాసంగులపాటి కోటేశ్వరరావు, రావినూతల సర్పంచ్ బద్రు నాయక్,ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు,చావా వెంకటేశ్వరరావు,సాయిబాబా టెంపుల్ చైర్మన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా,వాసవి మాత జయంతి వేడుకలు

- **ముఖ్యఅతిథిగా: పసర ఎస్ఐ తాజుద్దీన్**

**గోవిందరావుపేట, ఏప్రిల్ 26( డి డి 9 వార్త)** మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వాసవి మాత పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో ఈ వేడుకలకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది.

ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వాసవి మాత విగ్రహానికి పసర ఎస్ఐ తాజుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మహిళలు, సభ్యులు కలిసి భక్తిపూర్వకంగా కార్యక్రమాలను నిర్వహించారు.

అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన సంఘ సభ్యులు, ప్రజలు, ప్రయాణికులకు ఎస్ఐ తాజుద్దీన్ చేతుల మీదుగా మజ్జిగ, అరటి పండ్లు, బిస్కెట్లు, చల్లటి నీరు పంపిణీ చేశారు.

కార్యక్రమం ముగింపులో మండల అధ్యక్షుడు యాద రమేష్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు, మహిళలు ఎస్ఐ తాజుద్దీన్‌ను ఘనంగా సత్కరించారు.

ఈ వేడుకల్లో భాను ప్రకాష్, మత్స్యగిరి, శ్రీధర్, రాజేందర్, రాజు, సాయిరాం, సురేష్, చంద్రశేఖర్, రామకృష్ణ, నవీన్, సురేష్, చంటి తదితరులు, మహిళలు పాల్గొన్నారు.

## మణుగూరులో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన
# శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు..

- **పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ సభ్యులు..**
- **ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ఉప సర్పంచ్ గాండ్ల సురేష్.**

**మణుగూరు. ఏప్రిల్ 26 (డి డి 9వార్త)**

విశ్వజనని,లోకమాత శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని పురస్కరించుకుని ఆదివారం నాడు మణుగూరు పట్టణంలోని గుట్ట మల్లారం గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి సహిత శ్రీ ఉమాలింగేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో గల అమ్మవారి ఆలయంలో మణుగూరు ఆర్య వైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, మరియు కుంకుమ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా సమితిసింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. ఆత్మగౌరవం కోసం ఆత్మార్పణ చేసిన వాసవిమాత నేపద్యం, సమాజ హితం కోసం పాటుపడిన ఆమె ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకం అని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మణుగూరు ఆర్య వైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ సభ్యులు దోసపాటి నాగేశ్వర రావు, విశ్వ నాథ గుప్తా, సి హెచ్ రమేష్,నరసింహారావు, కత్తి రాము తదితరులు పాల్గొన్నారు.





# భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా...

- **సోమవారం ఉదయం 10 గంటలకు మణుగూరు పట్టణం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహణ..**
- **బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు..**



**మణుగూరు. ఏప్రిల్ 26 (డి డి 9వార్త)**

భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గారి ఆదేశాను సారం సోమవారం నాడు ఉదయం 10 గంటలకు మణుగూరు పట్టణం లోని సీతారామ థియేటర్ ఎదురుగా గల మణుగూరు మండల మరియు పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుతుందని బిఆర్ఎస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు తెలియజేశారు. సోమవారం ఉదయం 9 గంటల కల్లా మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ ఏరియాలలో, అక్కడ ఉన్నటువంటి పార్టీ బాధ్యులు జెండా ఆవిష్కరణ చేసి అనంతరం ఉదయం 10 గంటల కల్లా మణుగూరులో నూతనంగా ప్రారంభించిన టువంటి పార్టీ కార్యాలయం వద్దకు చేరుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.





# శ్రీ సీతారామచంద్రస్వామి – శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం..

- **గ్రామాల్లో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిని ఐక్యతను పెంపొందిస్తాయన్న పాయం.**

**మణుగూరు. ఏప్రిల్ 26 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, పినపాక మండలం, పోట్లపల్లి గ్రామంలో ఆదివారం నాడు శ్రీ సీతారామచంద్రస్వామి మరియు శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని, ఇటువంటి కార్యక్రమాలు భక్తి, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గనిలో సమస్యలపై కార్మికుల గళం

- **జిడికె 11వ ఇంక్లైన్ లో మూడో చైర్ లిఫ్ట్ వెంటనే ప్రారంభించాలంటూ డిమాండ్**
- **ఎల్‌హెచ్‌డీ సెక్షన్‌లో గాలి, నీరు లేక ఇబ్బందులు**
- **వెంటనే పరిష్కారం కోరిన ఏఐటీయూసీ**



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 26 (డిడి9 వార్త):**

సింగరేణి ఆర్జీ1 ఏరియాలోని జీడికే 11వ ఇంక్లైన్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐటీయూసీ నాయకులు గని మేనేజర్‌తో చర్చించారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను ఈ విషయాన్ని వెల్లడించారు.

గనిలో గాలి, నీరు సరఫరా సరిగా లేకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సరైన గాలి లేకుండా విధులు నిర్వహించమని ఒత్తిడి చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఎల్.హెచ్.డి సెక్షన్‌లో గాలి, నీరు, వెలుతురు సౌకర్యాలు కల్పించాలని, మూడో చైర్ లిఫ్ట్‌ను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా పనిముట్లు సరిపడా లేవని, చైర్ కార్ల సంఖ్య పెంచాలని కూడా కోరారు. ఈ సమస్యలపై స్పందించిన గని మేనేజర్ వారం రోజుల్లో పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు, మైన్స్ మరియు సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# సర్కారు సొమ్ము అమ్ముకున్నా స్పందించని అధికారులు

- **మహాదేవ్‌పూర్ బాలుర పాఠశాలలో లక్షల విలువైన ప్రభుత్వ సంపద అన్యాక్రాంతం**
- **అధికారుల నిర్లక్ష్యంపై బీఆరెస్ నాయకురాలి ఫైర్**

**మహాదేవపూర్ ఏప్రిల్ 26 ( డిడి 9 వార్త )**

మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న 8 తరగతి గదులను డిస్మాంటిల్ చేయగా వచ్చిన సుమారు అయిదు, ఆరు లక్షల విలువైన కలప, ఇతర సామాగ్రిని కొందరు అక్రమంగా అమ్ముకున్నారని, ఈ విషయమై కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి వారి నుంచి స్పందన లేదని బీఆరెస్ మహిళా విభాగం మంథని నియోజక వర్గ ఇంచార్జ్ కేదారి గీత ఆదివారం నాడు ఒక ప్రకటనలో ఆరోపించారు. పాఠశాల గదులు డిమాలిష్ చేస్తే అందులో వాడిన కలప ఇతర సామాగ్రి బహిరంగ వేలం వేయకుండా అక్రమంగా తరలించారని ఆమె ఆరోపించారు.

ఈ నెల 19 న పాఠశాల ఆవరణ నుండి విలువైన సామాగ్రిని బయటకు తరలించారని, ఈ విషయం స్థానిక ఎం ఈ ఒ, పి ఆర్ ఏ ఇ లను ఫోన్ ద్వారా సంప్రదించగా మాకు ఎలాంటి సంబంధం లేదని తప్పించు కున్నారని,

పాఠశాల హెడ్‌మాస్టర్ ఫోన్ కాల్‌లకు స్పందించడం లేదని దీన్ని బట్టి అంతా కలిసే అమ్ముకున్నట్టు అనుమానించాల్సి వస్తోందని ఆమె పేర్కొన్నారు.

స్థానిక అధికారుల నుంచి ఏ విధమైన స్పందన రాని కారణంగా జిల్లా కలెక్టర్, డి ఇ ఒ లకు ఫిర్యాదు చేసి నాలుగు రోజులైనా వారు కూడా ఏమి చర్యలు తీసుకోక పోగా, ఫిర్యాదు తర్వాత కూడా అక్రమ రవాణా కొనసాగిందని ఇదంతా అధికారులు, అధికార పార్టీ నాయకుల అండతోనే సాగుతోందని ఆమె ఆ ప్రకటనలో ఆరోపించారు.

స్థానిక ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబు వెంటనే జోక్యం చేసుకోవాలని, స్థానిక కాంగ్రెస్ నాయకుల అరాచకాలను అరికట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

## సింగరేణి కార్మికులకు అన్యాయం...

# రేణి హాస్పిటల్‌పై ఆగ్రహ జ్వాలలు

- **భోజనం లేక ఇబ్బందులు – ప్రశ్నిస్తే దురుసు వైఖరి, చర్యలు తీసుకోవాలని డిమాండ్**




**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 26 (డిడి9 వార్త):**

సింగరేణి ఏరియా హాస్పిటల్ నుండి కరీంనగర్‌లోని రేణి హాస్పిటల్‌కు రెఫరల్ ద్వారా వెళ్లి చికిత్స పొందుతున్న సింగరేణి కార్మికులకు గత కొన్ని సంవత్సరాలుగా భోజన సదుపాయం కల్పించడం లేదని బాధితులు తెలిపారు.

రేణి హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ ద్వారా చేరిన పేషెంట్లకు మాత్రమే భోజనం అందిస్తూ, సింగరేణి కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.

ఈ విషయంపై ఆర్జీవన్ సింగరేణి కార్మికులు దండే యశ్వంత్ గౌడ్, ఆరెల్లి అనిల్ కుమార్ గౌడ్, కిరణ్ కుమార్ మరియు బీఆర్ఎస్వి నాయకుడు గుడెపు రణధీర్ హాస్పిటల్ యాజమాన్యాన్ని, జీఎం పవన్‌ను ప్రశ్నించగా, వారు దురుసుగా ప్రవర్తించినట్లు తెలిపారు.

ఈ నేపథ్యంలో సింగరేణి సంబంధిత అధికారులు, బాల కోటయ్య మరియు సిఅండ్ఎండీ ఈ అంశంపై కఠిన చర్యలు తీసుకొని, సింగరేణి కార్మికులకు భోజన సదుపాయం కల్పించాలని బాధితులు కోరుతున్నారు.